RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 385 పేజీలు : 6 వెల: రూ : 2 శనివారం, 15- జూన్ 2024

## మోదీతో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ భేటీ.

వాస్తవ తెలంగాణ న్యూస్ : మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి ఇటలీ పర్యటనకు వెళ్లిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. అక్కడ బిజీ బి జీ ా గడుపుతున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రపంచ దేశాల అధినేతలతో స వ ా వే శా ల ం జరుపుతున్నారు. ఈ క్రమంలోనే ఉక్రెయిన్ అ ధ్య క్షు డ ు వొలోదిమిర్ జెలెన్స్కీతో భేటీ అయ్యారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం విషయంలో పశ్చిమ దేశాల నుంచి వచ్చిన ఒత్తిడిని సైతం తట్టుకుని భారత్.. స్వతంత్ర వైఖరిని ప్రదర్శించింది. చర్చలు, దౌత్యమార్గాల ద్వారానే ఇరు దేశాల మధ్య తలెత్తిన సమస్యలు పరిష్కరించుకోవాలని ఇప్పటికే రష్యా, ఉక్రెయిన్ అధ్యక్షులకు భారత్ సూచిస్తూనే ఉంది. ఈ నేపథ్యంలోనే రష్యా వ్యతిరేకంగా ఐక్యరాజ్యసమితిలో జరిగిన ఓటింగ్‌కు పలుమార్లు భారత్ దూరంగా ఉంది. రష్యా-ఉక్రెయిన్ దేశాల మధ్య శాంతియుత పరిష్కారం కోసం భారత్ ప్రయత్నాలు చేస్తూనే ఉంటుందని ప్రధాని నరేంద్రమోదీ స్పష్టం చేశారు. ఈ సమావేశానికి ముందు మొదట కలుసుకోగానే.. మోదీ, జెలెన్స్కీ ఒకరినొకరు గట్టిగా హగ్ చేసుకున్నారు. ఈ సందర్భంగా ట్వీట్ చేసిన మోదీ.. జెలెన్స్కీతో చాలా ప్రొడక్టివ్ భేటీ జరిగిందని పేర్కొన్నారు. ఉక్రెయిన్‌తో ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్టం చేసుకునేందుకు భారత్ ఆసక్తిగా ఉందని తెలిపారు. చర్చలు, దౌత్యం ద్వారానే ప్రస్తుతం రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న వివాదంలో శాంతికి మార్గమని భారత్ విశ్వసిస్తుందని నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు.




## నిరుద్యోగుల కోసం కాంగ్రెస్ పార్టీ చేసిందేంటి : హరీశ్‌రావు

వాస్తవ తెలంగాణ న్యూస్,హైదరాబాద్ :డీఎస్సీ నోటిఫికేషన్ పోస్టుల సంఖ్య పెంచడంతోపాటు, ఎన్నికల మేనిఫెస్టోలో యువతకు ఇచ్చిన అన్ని హామీలు అమలు చేయాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉండగా నిరుద్యోగులను అనేక విధాలుగా రెచ్చగొట్టిన నాయకులు, అధికారంలోకి రాగానే వారి పట్ల దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. అందుకు ఈ దృశ్యాలే సజీవ సాక్ష్యమని పేర్కొంటూ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా పలు వీడియోలను ట్వీట్ చేశారు.గ్రూప్ 1 మెయిన్స్ కు 1:100, గ్రూప్ 2 %ు% 3 పోస్టులు పెంచాలని అభ్యర్థులు.. నాయకుల కాళ్ళు పట్టుకొని వేడుకునే పరిస్థితి రావడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గ్రూప్ 1 మెయిన్స్ కు 1:100 ఎలిజిబిలిటీని పరిగణించాలని విజ్ఞప్తి చేసిన వారికి, అధికారంలోకి రాగానే ఆ విజ్ఞప్తులు ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. 25 వేల టీచర్ పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని ఎన్నికల హామీగా చెప్పిన కాంగ్రెస్ పార్టీ, 11 వేల పోస్టులు మాత్రమే వేసి చేతులుదులుపుకున్నదని మండిపడ్డారు.అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి, ఆరు నెలలు గడుస్తున్నా ఆ ప్రక్రియకు సంబంధించి ఎలాంటి ప్రణాళిక రూపొందించకపోవడం విద్యార్థులను మోసం చేయడమేనని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భర్తీ చేసిన పోస్టులకు నియామక పత్రాలు అందించి, 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని డబ్బా కొట్టుకోవడం తప్ప, యువత, నిరుద్యోగుల కోసం కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమిటి అని నిలదీశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి గ్రూప్స్ విద్యార్థుల వినతులను పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## జీ7 సదస్సులో అపురూప దృశ్యం.





దక్షిణ ఇటలీలోని అపులియాలో జరుగుతున్న జీ7 దేశాల సదస్సులో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ సదస్సుకు వచ్చిన పలు ప్రపంచ దేశాధినేతలతో ప్రధాని మోడీ భేటీ అవుతూ బిజీబిజీగా గడుపుతున్న సంగతి తెలిసిందే.. అయితే ఈ సవ-ంవేశంలో అరుదైన దృశ్యం చోటు చేసుకుంది. శుక్రవారం జరిగిన %+%7 సమ్మిట్ లో ఔట్‌రీచ్ సెషన్‌లో ప్రధాని నరేంద్ర మోడీ.. పోప్ ఫ్రాన్సిస్‌లు కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. అనంతరం సదస్సులో ఉన్న ఇతర ప్రపంచ నాయకులతో కలిసి ప్రపంచ సమస్యలపై ప్రధాని మోడీ చర్చించారు. 87 ఏళ్ల కాథలిక్ చర్చి అధినేత పోప్ ఫ్రాన్సిస్ వీల్ చైర్ లో బోర్గో ఎగ్నాజియా శిఖరాగ్ర వేదిక వద్ద చేరుకున్నారు. ఈ సమయంలో అక్కడ ఉన్న ప్రపంచ నాయకులను పలకరించడానికి టేబుల్ చుట్టూ ఉన్న నేతలను పలకరించడానికి వీల్‌ఛైర్‌లో పోప్ అనుచరులు తీసుకుని వెళ్ళారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ పోప్ ఫ్రాన్సిస్ కలుసుకున్నారు. ఒకరితోనొకరు మాట్లాడుతూ కనిపించారు. ఈ సమవేశంలో ఔట్‌రీచ్ సెషన్‌లో పోప్ ఫ్రాన్సిస్ మాట్లాడుతూ "%ూ×%ని సద్వినియోగం చేసుకోవడం మనలో ప్రతి ఒక్కరిపై ఉంది" అని %+%7, ఇతర నాయకులు పాల్గొన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎనర్జీ, ఆఫ్రికా, మెడిటరేనియన్ వంటి అనేక అంశాలకు గురించి ప్రస్తావించారు.

# రేవంత్ సర్కార్ మహిళలకు మరో కొత్త పథకం




వాస్తవ తెలంగాణ న్యూస్,హైదరాబాద్ : తెలంగాణలోని మహిళామణులకు రేవంత్ రెడ్డి సర్కార్ మరో గుడ్ న్యూస్ వినిపించింది. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకమే కాకుండా 500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు మరో కొత్త పథకాన్ని అమలు చేసేందుకు కసరత్తు చేస్తోంది. మహిళల సాధికారత కోసం.. రాష్ట్రంలో "మహిళా శక్తి- క్యాంటీన్ సర్వీస్"ల ఏర్పాటుకు సీఎస్ శాంతి కుమారి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో "మహిళా శక్తి- క్యాంటీన్ సర్వీస్"లను ఏర్పాటు చేస్తున్నట్టు సీఎస్ శాంతి కుమారి వెల్లడించారు.రాష్ట్రంలో మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అన్ని ప్రధాన కార్యాలయాలు, కలెక్టరేట్లు, పర్యాటక ప్రాంతాలు, దేవాలయాలు, బస్ స్టాండ్‌లు, పారిశ్రామిక ప్రాంతాల్లో మహిళా సంఘాల నిర్వహణలో ప్రత్యేకంగా క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామని సీఎస్ శాంతి కుమారి తెలిపారు. ఇప్పటికే.. అన్న క్యాంటీన్ల పేరుతో కేరళలో, దీదీ కా రసోయ్ అనే పేరుతో బెంగాల్‌లో నడుస్తున్న క్యాంటీన్ల పనితీరుపై అధ్యాయనం చేసినట్లు వివరించారు.రానున్న రెండేళ్లలో కనీసం 150 క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎం శాంతికుమారి వెల్లడించారు. ఈ క్యాంటీన్ల నిర్వహణను గ్రామైక్య సంఘాలకు అప్పగించనున్నట్టు తెలిపారు. క్యాంటీన్ నిర్వహణపై సంఘాలకు ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వనున్నట్టు వివరించారు. క్యాంటీన్ల పనితీరు, నిర్వహణ, వీటి ఏర్పాటుకు ఎంత విస్తీర్ణంలో స్థలం అవసరం, వీటి ఏర్పాటుకు రోడ్ మ్యాప్ తదితర అంశాలపై సవివరంగా ప్రణాళికను రూపొందించాల్సింగా గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్ శాఖ కమిషనర్‌ను సీఎస్ ఆదేశించారు.

## మంత్రవర్గ కూర్పులో చంద్రబాబు చాణక్యం

ఆంధ్రప్రదేశ్ కొత్త మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శాఖలు కేటాయించారు. ఈ మేరకు జాబితాను అధికారికంగా విడుదల చేశారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు డిప్యూటీ సీఎంతో పాటు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు కేటాయించారు. నారా లోకేశ్‌కు విద్య (హెచ్ఆర్‌డీ), ఐటీ, ఆర్టీజీ శాఖలు, కింజరాపు అచ్చెన్నాయుడుకు వ్యవసాయ శాఖను అప్పగించారు.

రాజకీయ చాణుక్యుడిగా పేరొందిన చంద్రబాబు%ొ% తన మంత్రివర్గ కూర్పులోనూ అదే చాణక్యం ప్రదర్శించారు. ఇటీవల ముఖ్య నేతల సమావేశంలో ఇకమీదట మారిన చంద్రబాబును చూస్తారన్న బాబు.. మాట వరసకు అనలేదని నిరూపించారు. మంత్రవర్గ కూర-ృతోనే ఏపీలో ప్రక్షాళన మొదలు పెట్టినట్లు కనిపిస్తున్నారు. అయితే చంద్రబాబు కేబినెట్‌లో తొలిసారి మంత్రి పదవులు దక్కించుకున్నవారు చాలా మంది ఉన్నారు. బాబు కేబినెట్‌లో 12మంది కొత్త ముఖాలే కనిపిస్తున్నాయి. ఒకసారి లిస్ట్ పరిశీలిద్దాం

1. పవన్ కల్యాణ్- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి
2. వంగలపూడి అనిత- హెూంశాఖ
3. సత్యకుమార్- వైద్య, ఆరోగ్యశాఖ
4. నిమ్మల రామానాయుడు-జలవనరుల శాఖ
5. పయ్యావుల కేశవ్-ఆర్థిక శాఖ
6. అనగాని సత్యప్రసాద్-రెవెన్యూశాఖ
7. బాల వీరాంజనేయ స్వామి-సాంఘిక సంక్షేమ శాఖ
8. గొట్టిపాటి రవికుమార్-విద్యుత్ శాఖ
9. సంధ్యారాణి-మహిళా, గిరిజన సంక్షేమ శాఖ
10. జనార్ధన్‌రెడ్డి-రోడ్లు, భవనాల శాఖ
11. టీజీ భరత్-పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్
12. సవిత-బీసీ వెల్ఫేర్, చేనేత

సీనియారిటీ సీనియారిటీనే%ొ% బట్ ప్రయారిటీ కూడా చాలా ఇంపార్టెంట్. ఆ శాఖల పట్ల వారు ఎంత ఉత్సాహంగా ఉన్నారన్నదీ మరీ ముఖ్యం. అందుకే కొత్తవారైనా సరే, అలాంటి వారినే కీలక శాఖలకు ఎంపిక చేశారు చంద్రబాబు. చంద్రబాబు టీమ్‌లో సగానికి పైగా కొత్తవారే ఉన్నారంటే, ఆయన ప్రయారిటీస్ ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. అందులోనూ కీలక శాఖలన్నీ కొత్తవారికే దక్కడం మరో విశేషం. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన పవన్ కల్యాణ్‌కు కీలకమైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖతోపాటు సైన్స్ అండ్ టెక్నాలజీకి సంబంధించిన బాధ్యతలను కూడా కట్టబెట్టారు చంద్రబాబు. దీనికి కారణం లేకపోలేదు. ఆ జోనల్‌లో పవన్‌కు ఉన్న ఇంట్రస్ట్ కూడా అలాంటిదని చెప్పొచ్చు. వంగలపూడి అనితకు కీలకమైన హెూంశాఖ దక్కడం విశేషం. గత ప్రభుత్వంతో అనిత చేసిన పోరాటానికి తగిన గుర్తింపు అని కూడా అంటున్నారు టీడీపీ నేతలు. ఇక పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు కూడా తొలిసారి మంత్రి పదవి చేపట్టారు. అయితే, ఆయనకు కీలకమైన జలవనరుల శాఖ దక్కడం విశేషం. రామానాయుడి ఎంపికలోనూ చంద్రబాబు చాణక్యం చూపించారనుకోవచ్చు. స్వయానా రైతుగా, సాగునీటి విషయంలో రైతుల పక్షాన పోరాడిన రామానాయుడికి ఆ రంగంలో కాస్త పట్టుంది. అందుకే ఈ బాధ్యతలు అప్పగించారు చంద్రబాబు. సీనియర్ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ కు కూడా అమాత్య యోగం తొలిసారే. అయితే, పీఏసీ చైర్మన్‌గా ఆర్థిక లావాదేవీలపై మంచి పట్టుండటం, దానికి సంబంధించి అనర్గళంగా మాట్లాడే నాలెడ్జ్ ఉండటం పయ్యావులకు కలిసొచ్చింది. అందుకే, ఆయనకు కీలకమైన ఆర్థికశాఖను ఇచ్చారు చంద్రబాబు. అనగాని సత్యప్రసాద్‌కు కీలకమైన రెవెన్యూ శాఖను అప్పగించారు చంద్రబాబు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ మీద గట్టిగా పోరాటం చేశారు అనగాని. అంతేకాదు, భూముల రికార్డుల విషయంలో ఆయనకు మంచి పట్టే ఉంది. అందుకే సత్యప్రసాద్‌ను రెవెన్యూ మంత్రిగా ఎంపిక చేసుకున్నారు చంద్రబాబు.ఫస్ట్ టైమ్ మంత్రిపదవి దక్కిన వారిలో బాల వీరాంజనేయ స్వామికి సాంఘిక సంక్షేమ శాఖ, గొట్టిపాటి రవికుమార్ కు విద్యుత్ శాఖ, సంధ్యారాణికి మహిళా, గిరిజన సంక్షేమ శాఖ.. బీసీ జనార్ధన్‌రెడ్డికి రోడ్లు, భవనాల శాఖ.. సవితకు బీసీ వెల్ఫేర్, చేనేత శాఖలను అప్పగించి కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు చంద్రబాబు. ఇక టీజీ వెంకటేశ్ వారసుడిగా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన టీజీ భరత్‌కు.. వైశ్య కోటాలో టీజీ భరత్‌కు పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖను కేటాయించారు చంద్రబాబు. ఇండస్ట్రియలిస్ట్‌గా భరత్‌కు ఉన్న అనుభవం దృష్ట్యా.. బాబు ఈ నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది.





# కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ లకు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నేత బలవంత చారి




ఉప్పల్, జూన్ 14 ( వాస్తవ తెలంగాణ ):బిజెపి సీనియర్ నాయకులు ఉప్పోజి బలవంత చారి కేంద్ర ప్రభుత్వ బొగ్గు గనులు, మైనింగ్ శాఖల మంత్రిగా భాద్యతలు స్వీకరించిన కిషన్ రెడ్డిని దిల్లీ లోని వారి కార్యాలయం లో, కేంద్ర ప్రభుత్వ హెూం శాఖ సహాయ మంత్రిగా భాద్యతలు స్వీకరించిన బండి సంజయ్ కుమార్ ను దిల్లీ లోని వారి నివాసంలో కలిసి ఉప్పోజి బలవంత చారి శాలువా తో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బలవంత చారి మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రానికి రెండు కేంద్ర మంత్ర పదవులు రావడం శుభసూచకమని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి నిధులు తీసుకురావడానికి కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ లు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల నాటికి రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# వేం పురుషోత్తం రెడ్డికి ప్రథమ వర్ధంతికి హాజరైన కాంగ్రెస్ నేతలు




**-వేం పురుషోత్తం రెడ్డికి నివాళులర్పించిన నేతలు**

ఉప్పల్, జూన్ 14 (వాస్తవ తెలంగాణ ) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ (ముఖ్యమంత్రి వ్యక్తిగతసలహాదారు ) వేం నరేందర్ రెడ్డి సోదరులు వేం పురుషోత్తం రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం వరంగల్ లో నిర్వహించారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి , మేడ్చల్ నియోజకవర్గ ఇంఛార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, టిపిసిసి జనరల్ సెక్రటరీ నర్సారెడ్డి భూపతిరెడ్డి లు హాజరై పురుషోత్తం రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# గుర్రపు డెక్క తొలగింపు పనులను ప్రారంభించిన నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్




ఎంటమాలజీ, రాంకీ సిబ్బంది పాల్గొన్నారు.



నాచారం, జూన్ 14 వాస్తవ తెలంగాణ :హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువులోని గుర్రపు డెక్క తొలగింపు పనులను ( ఎఫ్ టి సి మెషీన్) శుక్రవారం నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ ప్రారంభించారు. ఎన్నికల కోడ్ వలన కొద్ది రోజులుగా గుర్రపు డెక్క తొలగించలేకపోమని తొందర్లోనే హెచ్ఎంటి నగర్ లోని గుర్రపు డెక్క పూర్తిగా తొలగించి పటేల్ కుంట చెరువులోని గుర్రపు డెక్క కూడా తొలగిస్తామని కార్పొరేటర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, బారాస నాచారం డివిజన్ నాయకులు,

# వర్షాకాలం, బక్రీద్ పై మున్సిపల్ శాఖ అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే మణిక్ రావు




సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి : జహీరాబాద్ పట్టణ పరిధిలో వర్ష కాలం %ఠ% బక్రీద్ పర్వదినం సందర్భంగా జహీరాబాద్ శాసనసభ్యులు శ్రీ కొనింటి మాణిక్ రావు మున్సిపల్ కమీషనర్, డిఈ, సానిటరీ ఇన్స్పెక్టర్, సిబ్బంది తో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బక్రీద్ పండగ సందర్భంగా ఈద్గా వద్ద %ఠ% పట్టణ వార్డులలో పరిశుభ్రత, వీది దీపాలు, సక్రమంగా ఉండేలాగా చూడాలని ఆదేశించారు. అదేవిదంగా వర్ష కాలం లో సీసనల్ వ్యాధులు వ్యాపించకుండా ముర్కి కాలువలు శుభ్రంగా ఉంచాలని బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, దోమల కోసం దోమల మందు తరచూ వీధుల్లో ఉపయోగించాలని, పట్టణ ప్రజలకు ఎటువంటి ఇబంధులు కలగకుండా మున్సిపల్ సిబ్బంది పని చేయాలనీ %ఠ% పెండింగ్ కాంట్రాక్టు పనుల గురించి అడిగి తెల్సుకున్నారు, అదేవిదంగా మంచి నీటి కోరుత పట్టణం లో ఉండొద్దు అని త్రాగు నీరు అందించాలి అని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ ఛైర్మన్లు అల్లాడి నర్సింలు, తంజీమ్, మాజీ పట్టణ అధ్యక్షులు యాకుబ్, మోహిద్దీన్, మాజీ కౌన్సిల్లర్ అబ్దుల్లా, సీనియర్ నాయకులు బండి మోహన్ పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టండి : డీఈని కోరిన పరమేశ్వర్‌రెడ్డి




ఉప్పల్, జూన్ 14 ( వాస్తవ తెలంగాణ ): కురుస్తున్న వర్షాలతో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. శుక్రవారం విద్యుత్ శాఖ డీఈ సూర్యనారాయణ ని పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంతర విద్యుత్ ను అందిస్తుందన్నారు. వినియోగదారులకు కూడా ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి పథకం కింద అర్హులకు 200 యూనిట్ల వరకు జీరో బిల్లు కింద ఉచితంగానే సరఫరా చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అర్హులందరికీ ఈ పథకం అమలయ్యేలా చూడాలన్నారు. కార్యక్రమంలో పాశికంటి నాగరాజ్ నేత,గరిక సుధాకర్ ,పద్మావతి కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ,విజయ్ కుమార్ ,సల్ల ప్రభాకర్ రెడ్డి ,బాబు రావు ,ధర్మేందర్ నాయక్



,అజీద్ ,పాల్గొన్నారు

# ఘనంగా జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నరసయ్య జన్మదిన వేడుకలు





హైదరాబాద్, జూన్ 14( వాస్తవ తెలంగాణ ): తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో నాంపల్లి పార్టీ కార్యాలయంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఎం నరసయ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం హాజరై నరసయ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో గ్రేటర్ హైదరాబాద్ బీసీ సెల్ అధ్యక్షుడు యశ్వంత్ కుమార్, ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రగిరి సత్యనారాయణ , యువజన సమితి రాష్ట్ర అధ్యక్షుడు సలీం పాషా ,పార్టీ రాష్ట్ర నాయకులు మల్లెల రామనాథం, శివ, నగర ఉపాధ్యక్షులు పునీరెడ్డి జైపాల్ రెడ్డి ,లక్ష్మణ్ ,కోశాధికారి సురేష్ ,కార్యదర్శి పులిపాటి సుధాకర్ ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు రాజు ,నాయకులు మాణిక్యం , కాకునూరి సుధాకర్ ,ఇస్మాయిల్, సత్యనారాయణ రెడ్డి, పటాన్చెరు అసెంబ్లీ ఇన్చార్జి హనుమంత్ రెడ్డి, నరసింహ సందేశ్, పవన్ తదితరులు ఉన్నారు.

# రక్తదానం చేయండి ప్రాణ దాతలు కండి




**-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

ఉప్పల్, జూన్ 14( వాస్తవ తెలంగాణ ): నువ్విచ్చే రక్తం మరొకరి జీవితం ఒకరి దానం ఒకరి ప్రాణం రక్తదానం చేయండి ప్రాణదాతలు కావాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాచారం ఈ ఎస్ ఐ హాస్పిటల్ లో రక్తదాన దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం యొక్క ప్రాముఖ్యత ప్రాణాలను కోల్పోయిన వేలాది మంది జీవితాలను కాపాడడమే కాదు, అనేక వ్యాధుల బారిన పడిన మరెంతో మంది ప్రాణాలను కాపాడటానికి అనేక వ్యాధులతో పోరాడటానికి వారికి సహాయం చేస్తుంది. ప్రజలు తమ రక్తాన్ని దానం చేసినప్పుడు, వారు అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందారని కూడా గమనించబడింది. రక్తదానం చేసే చాలా మంది వ్యక్తులు వారి వ్యాధుల నుండి త్వరగా కోలుకుంటారు, మరియు ఎక్కువ కాలం జీవించగలుగుతారు, ఇది బరువు తగ్గడానికి, ఆరోగ్యకరమైన కాలేయం, ఐరన్ స్థాయిని నిర్వహించడానికి, గుండెపోటు, క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని ఆయన అన్నారు.



ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ , గంధం నాగేశ్వర్ రావు , హాస్పిటల్ సూపింటెండెంట్ డాక్టర్ కమల , డాక్టర్స్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని యుపిఎస్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పట్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే గారు విద్యార్థులతో అక్షరాలు దిద్దించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ సరూర్ శేఖర్ వై చైర్మన్ దారం శంకర్, ముంతాజ్, మజీద్ తదితరులు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో సదుపించే బదులు గవర్నమెంట్ పాఠశాలలో సరైన విద్య అందుతుందని తెలిపారు పాఠ్యపుస్తకాలు మధ్యాహ్న భోజనం విద్యార్థులు సంతోషంగా చదువుకుంటారని ఎమ్మెల్యే గారు తెలిపారు.



# సంగారెడ్డి పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో పల్లకి సేవ.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :ఉత్తర నక్షత్రం సందర్భంగా సంగారెడ్డి లోని శ్రీ నవరత్నాల దేవస్థానంలో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయంలో శ్రీ మణికంఠ అయ్యప్ప ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పల్లకి సేవ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రాము గురుస్వామి ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు చేశ-ారు. గురు స్వాములు అయ్యప్పని కీర్తిస్తూ పాటలు పాడుతూ పలక సేవను ఊరేగించారు. అయ్యప్ప స్వామికి మాకు ఎప్పుడు గురు సా-్వముల ఆధీనంలో భక్తిశ్రద్ధలతో పాటలు పాడుకుంటూ భజన కీర్తనలు చేస్తామని గురుస్వాములు తెలిపారు.



# సంగారెడ్డి జిల్లా కంది మండలం ప్రభుత్వ బడుల్లో లాప్టాప్ లతో బోధన: కలెక్టర్.





సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా కంది మండలం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ట్యాబులతో విద్యార్థులకు బోధన అందిస్తున్నామని కలెక్టర్ అల్లూరు క్రాంతి తెలిపారు, కంది, చర్లగూడెం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన బడిబాట కార్యక్రమం ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఆటల పాటలతో బోధన అందిస్తున్నామని తెలిపారు అనంతరం విద్యార్థులకు పుస్తకాలు మరియు, యూనిఫామ్ పంపిణీ చేశారు. ప్రతి ఒక్క విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చదువుకుంటే ఉన్నత స్థాయికి చేరుతారని ఆమె తెలిపారు. విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించిన కలెక్టర్. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా కంది గ్రామంలోని మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి పాల్గొన్నారు. 14 మంది చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ యూనిఫామ్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉబ్బ చెరువు (మినీ ట్యాంక్ బండ్) కట్టను ధ్వంసం చేసి రోడ్డు వేసుకున్న వెంచర్ అనుమతులను వెంటనే రద్దు చేయాలి

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా సదాశివపేట




పట్టణంలో ఉబ్బ చెరువు ఆకట్ట ధ్వంసం చేసిన సంజీవని లేక్ సిటీ వెంచర్ యజమాన్యం పైన చట్ట పరంగా చర్యలు తీసుకోవాలి రియల్ ఎస్టేట్ వ్యాపారులతో అధికారులు కుమ్మకు ని ఉభ చెరువు (మినీ ట్యాంక్ బండ్) కట్టను ధ్వంసం చేసి రోడ్డు వేసిన వెంచర్ అనుమ-తులను వెంటనే రద్దు చేయాలని, ఉభ చెరువు (మినీ ట్యాంక్ బండ్) ను రక్షించాలని వై ఎఫ్జిల్లా కార్యదర్శి అనిల్ డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉభా చెరువు కట్టను సందర్శించడం (మినీ ట్యాంక్ బండ్) జరిగింది ఈ సందర్భంగా డి.వై.ఎ.ఫ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ ఉభ చెరువు 99 ఎకరాల విస్తీర్ణంలో ఉన్నదని, చెరువు ఈ మినీ ట్యాంక్ బండ్ ధ్వంసం చేసి సంజీవని లేక్సిటి యజమాన్యం కట్ట కానుకొని వెంచర్ను నిర్మించడం చట్ట విరుద్ధంగా ఉందని అన్నారు ఈ యజమాన్యం విచ్చలవిడిగా ఉబా చెరువు కట్టను తొలగించడం మూలంగా కట్టను తొవ్వడంతో చిన్నపాటి వర్షాలకే కట్టలో నుంచి వాటర్ లీకేజీ కావడం జరుగుతుంది ఇది ఇదేవిధంగా గనుక కొనసాగితే భారీ వర్షాలకు ఈ కట్ట తెగిపోయే ప్రమాదం ఉంది ఈ కట్టను మరమ్మతులు చేయించి కాపాడవలసిన బాధ్యత అధికారుల పైన ఉందని అన్నారు ఊబా చెరువు కట్టను ధ్వంసం చేసి అక్రమంగా రోడ్డు వేసిన సంజీవని లేక్ సిటీ వెంచర్ యజమాన్యం పైన చట్టపరంగా క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలి పట్టణానికి అనుకొని ఉండడంతో పట్టణ ప్రజలకు అల్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు సదుద్దేశంతో పట్టణ సుందరీకరణలో భాగంగా 5 కోట్ల నిధులు ఖర్చుపెట్టి చెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్ గా నిర్మించారాని అన్నారు ప్రజలు ఉదయం సాయంత్రం వాకింగ్ చేస్తూంటారు.. అల్లాహతకరమైన వాతావరణం కోసం ప్రజల సాయంత్రం పూట మినీ ట్యాంక్ బండ్ పైకి వచ్చి స్వేద తీరుతున్నారు. పట్టణ ప్రజలకు పెద్ద ఎత్తున ఉపయోగపడే ఉభ చెరువును కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమార్కులు ధ్వంసం చేశారన్నారు చెరువు పక్కనే ఉన్న ప్లాట్ల వెంచర్ కు అసలు రోడ్డు లేదు. కానీ ప్రభుత్వ అధికారులు వెంచర్ కు అనుమతులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు.. ఎఫ్.టి.ఎల్ బఫర్ జోన్ లో ఎటువంటి నిర్మాణాలు చేపట్టొద్దని అటువంటి వెంచర్లకు అనుమతులు ఇవ్వొద్దని నిబంధనలు ఉన్నా.. అవేవీ పట్టించుకోకుండా అక్రమంగా వెంచర్లు వేస్తున్నారు. వెంచర్ల య-జమాను అధికారులు కొమ్మక్కై ఇస్తారాజంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. చెరువు కట్టను ధ్వంసం చేయడంతో చెరువులో నీళ్లు లేకుండా పోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు ఆయకట్ట రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు పెద్ద ఎత్తున పట్టణ ప్రజలకు, ఆయకట్టు రైతులకు నష్టం జరుగుతుంటే అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు చెరువు ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ ప్రదేశం దురాక్రమణ గురికాకుండా చూడాలని బంగారు మైసమ్మ గుడి ధ్వంసం చేసిన వెంచర్ యాజమాన్యం పై కఠిన చర్యలు చేపట్టాలని, వెంచర్ కు అక్రమంగా అనుమతులు ఇచ్చి వత్తాసు పడుతున్న అధికారులను సస్పెండ్ చేయాలని,ఉభ చెరువు కట్టను కాపాడాలని, అప్రోచ్ రోడ్డు లేనందున ఈ సంజీవని లేక్ సిటి వెంచర్ అనుమతులు ను రద్దు చేయాలని డి.వై.ఎ.ఫ డిమాండ్ చేస్తుందని అన్నారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ప్రభుత్వం హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డి.వై.ఎఫ్ సదాశివపేట పట్టణ కార్యదర్శి శ్రీకాంత్ నాయకులు ప్రశాంత్ రవి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా పొందిన సంగారెడ్డి జిల్లా, సదాశివపేట పట్టణానికి చెందిన మధునాల శ్రీలత

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణానికి చెందిన మధునాల శ్రీలత సమర్పించిన పరిశోధన పత్రాలకు గాను ఉస్మానియా యూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ (ఈ.సి.ఈ.) విభాగం నుండి ప్రతిష్టాత్మక డాక్టరేట్ పట్టా సాధించారు. నిపుణుల బృందం సిఫారసు మేరకు గత మంగళవారం తేది 11-06-2024 నాడు ఆమె సమర్పించిన పరిశోధన సిద్ధాంత వ్యాసం "ఎఫిసియెంట్ స్పెక్ట్రమ్ యుటిలైజేషన్ అండ్ ఛానల్ ఓవర్ హెడ్ మిటిగేషన్ ఇన్ ఎ కాగ్నిటివ్ రేడియో నెట్వర్క్" కుగాను డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డు లభించినది. పరిశోధనలో భాగంగా కృత్రిమ మేధస్సు (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్) ఉపయోగించి, మొబైల్ నెట్వర్క్ లో ప్రస్తుత మరియు భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలకు ఎమ్. శ్రీలత చేసిన పరిష్కారప్రతిపాదనలు ప్రపంచ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మక ఉచిత స్కూపస్, స్ప్రింజెర్, ఈ.ఎస్.సి.ఐ మరియు ఎస్.సి.ఐ.ఈ. వంటి పరిశోధనా పత్రికలచే ప్రచురింపబడ్డాయి. ఎమ్. శ్రీలత తన పరిశోధనలను ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన సహ ఆచార్యురాలు డా. ఏ. భారతి మరియు మాజీ సహ ఆచార్యురాలు డా. హేమలత రాళ్ళపల్లి గార్ల పర్యవేక్షణలో చేయటం జరిగింది.



# మగ్గం వర్క్ లో ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

సంగారెడ్డి వాసవి తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి స్టేట్ బ్యాంక్ ఆఫ్ గ్రామీణ స్వయం ఉపాధి కేంద్రం ఆధ్వర్యంలో మహిళలకు మగ్గం వర్క్ లో ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ రాజేంద్రప్రసాద్ శుక్రవారం తెలిపారు. సంగారెడ్డి ఉమ్మడి మెదక్ జిల్లాలకు చెందిన గ్రామీణ ప్రాంత మహిళలు 18 నుంచి 40 సంవత్సరాల వరకు ఉన్నవారు ఆరులని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల వారు ఇలాంటి మగ్గం వర్క్ నేర్చుకున్నట్లయితే వారికి కుట్టుమిషన్లతో మరియు టైలరింగ్ అన్ని విధాల నేలకు ఇంకా సరిపడే విధంగా ఉంటుందని తెలిపారు. దరఖాస్తులను 970 44 6956 నెంబర్ కు వాట్సప్ చేయాలని సూచించారు.




# సంగారెడ్డి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :జిల్లా కేంద్ర ఆస్పత్రిలో సాహితీ గురు స్వామి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రం ఉత్తర నక్షత్రం పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం చేసినట్లు గురుస్వాములు తెలిపారు. ఆసుపత్రిలో రోగులు, వారి బంధువులు 500 మందికి అన్నదానం చేసినట్లు తెలిపారు. అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని వారు తెలియజేశారు దేవుడు పేరు మీద అన్నదానం చేసినట్లయితే మంచి జరుగుతుందని తెలిపారు నిరుపేదలకు వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి ప్రభుత్వ ఆసుపత్రికి డబ్బులు లేకుండా వస్తారు కాబట్టి వారికి అన్నదానం చేయడం మంచిదని వారు పేర్కొన్నారు.

# సార్వత్రిక ఫలితాల్లో సంగారెడ్డి పోస్ట్: సిద్దిపేట లాస్ట్



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :ఓపెన్ సార్వత్రిక 10 ఇంటర్ ఫలితాల్లో ఉమ్మడి జిల్లాలోని సంగారెడ్డి జిల్లా విద్యార్థులు ప్రతిభ చాటారు. పదో తరగతిలో 79. 6% ఉత్తీర్ణతా సంగారెడ్డి జిల్లా ఫస్ట్ స్థానంలో నిలువగా... 77.95%తో మెదక్ ద్వితీయ స్థానం సంపాదించాయి. 42.65% సిద్దిపేట జిల్లా మూడో స్థానంలో నిలిచింది ఇక ఇంటర్ స్థానాలకు వెళ్తే సంగారెడ్డి జిల్లాలో. 67.032% రాగా, మెదక్ 60. 16% సెకండ్ స్థానం నిలువగా సిద్దిపేటలో. 37.18 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు సంగారెడ్డి జిల్లా డిఇఓ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లాకు మొదటి స్థానం రావడం ఆనందంగా ఉందని విద్యార్థులు వ్యక్తం చేశారు.

# సంగారెడ్డి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :జిల్లా కేంద్ర ఆస్పత్రిలో సాహితీ గురు స్వామి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రం ఉత్తర నక్షత్రం పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం చేసినట్లు గురుస్వాములు తెలిపారు. ఆసుపత్రిలో రోగులు, వారి బంధువులు 500 మందికి అన్నదానం చేసినట్లు తెలిపారు. అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని వారు తెలియజేశారు దేవుడు పేరు మీద అన్నదానం చేసినట్లయితే మంచి జరుగుతుందని తెలిపారు నిరుపేదలకు వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి ప్రభుత్వ ఆసుపత్రికి డబ్బులు లేకుండా వస్తారు కాబట్టి వారికి అన్నదానం చేయడం మంచిదని వారు పేర్కొన్నారు.



# సంగారెడ్డి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :జిల్లా కేంద్ర ఆస్పత్రిలో సాహితీ గురు స్వామి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రం ఉత్తర నక్షత్రం పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం చేసినట్లు గురుస్వాములు తెలిపారు. ఆసుపత్రిలో రోగులు, వారి బంధువులు 500 మందికి అన్నదానం చేసినట్లు తెలిపారు. అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని వారు తెలియజేశారు దేవుడు పేరు మీద అన్నదానం చేసినట్లయితే మంచి జరుగుతుందని తెలిపారు నిరుపేదలకు వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి ప్రభుత్వ ఆసుపత్రికి డబ్బులు లేకుండా వస్తారు కాబట్టి వారికి అన్నదానం చేయడం మంచిదని వారు పేర్కొన్నారు.



## ప్రజాసేవకుడూ చైర్మెన్ చంద్రారెడ్డికీ జన్మదిన శుభాకాంక్షల వెల్లువ.
## ఓల్టేజ్ హెూంలో అభిమానుల కెక్ కట్టింగ్, పండ్ల పంపిణి

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ :మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ చైర్మన్ బిజేపీ నాయకులు కౌకుట్ల చంద్రరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా బిజేపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్దా ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మానస ఓల్డ్ ఏజ్ హెూంలో పండ్లు మరియు బ్రెడ్ పాకెట్స్ పంచిపెట్టారు వారి సమక్షంలో కేక్ కట్ చేసి సేవా ధృరీకృథన్నీ చాటుకున్నారు. అభిమాన నాయకుడూ చంద్ర రెడ్డి అష్ట ఐశ్వర్యా ,ఆరోగ్యలతో తులతుగుతూ మరిన్ని అత్యున్నతమైన పదవులు పొందాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాగారం మున్సిపాలిటీ నాయకులు విపిఆర్, యూత్ నాయకులు రాహుల్ రెడ్డి,అంజిరెడ్డి,జూపల్లి నరేష్, నరేందర్ రెడ్డి, వామన్,చారి మరియు



నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్ కు ఎంపికైన కొండకల్ జడ్ పిహెచ్ఎస్ విద్యార్థుల ఎంపిక



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్: కేంద్ర ప్రభుత్వం వారు నిర్వహించే ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్) టెస్ట్ గత విద్యా సంవత్సరానికి గాను నిర్వహించిన పరీక్ష ఫలితాలు ఇటీవల విడుదలయ్యాయి. అందులో శంకర్పల్లి మండల పరిధిలోని కొండకల్ గ్రామ జడ్ పిహెచ్ఎస్ విద్యార్థులు తమ సత్తా చాటారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జీవనజ్యోతి తెలిపారు. 15 మంది విద్యార్థులు పరీక్ష రాయగా ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. పరీక్షలో ఎంపికైన విద్యార్థులకు ప్రతి సంవత్సరం ప్రభుత్వం నుంచి రూ.12 వేల స్కాలర్ షిప్ ఇంటర్మీడియట్ చదువు పూర్తయ్యే వరకు అందుతుందన్నారు. లోహిత్ కుమార్, మన్నే శృతి, గంద్ర శిరీష, ఎరుకల దీపిక, ఎరుకల దీక్షిత, రేపాని సుమలతలు ఎంపికయ్యారని ఆమె తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ప్రధాన ఉపాధ్యాయురాలు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘునందన్ రెడ్డి, అంజిరెడ్డి, రామకృష్ణారావు, కుసుమ కుమారి, సుజాత, జంగయ్య, రాములు, వెంకటేష్ గౌడ్, రాధా, హరికృష్ణ, యాదయ్య, అరుంధతి పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు ప్రభుత్వ పాఠశాలలో బడిబాట అక్షరాభ్యాసం




శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్: శంకర్పల్లి మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులకు ఉపాధ్యాయులు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల వైస్ ఎంపీపీ బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి హాజరై అక్షరాభ్యాసంలో పాల్గొన్నారు. వైస్ ఎంపీపీ సరస్వతీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి చిన్నారులతో పలకలపై అక్షరాలు దిద్దించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ ప్రవళిక మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవం గల ఉపాధ్యాయులచే మెరుగైన విద్యను అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీపీసి అధ్యక్షురాలు లక్ష్మి, ఉపాధ్యాయులు అరిఫ్ పాష, నరేందర్ రెడ్డి, కృష్ణ ఉన్నారు.



## శంకర్ పల్లి మున్సిపల్ లో బిజెపి విజయోత్సవ ర్యాలీ.

**బిజెపి మున్సిపల్ అధ్యక్షులు బీర్ల సురేష్ యాదవ్**

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్: నేడు శంకర్పల్లి పట్టణ కేంద్రానికి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి రానున్నారని బీజేపీ మండల, మున్సిపల్ అధ్యక్షులు, బీర్ల సురేష్ యాదవ్, మండల అధ్యక్షులు రాములు గౌడ్, తెలిపారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం మాట్లాడుతూ బిజెపి చేవెళ్ల గడ్డపై ఘన విజయం సాధించినందుకు మునిసిపల్ పరిధిలోని రామంతాపూర్ హనుమాన్ దేవాలయం నుంచి శంకర్పల్లి ప్రధాన చౌరస్తా వరకు విజయోత్సవ ర్యాలీ ఉంటుందన్నారు. అనంతరం సంగారెడ్డి రోడ్డు లో గల మనీ గార్డెన్ లో సన్మాన సభ ఉంటుందని, మండల, మున్సిపల్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## భూసార పరిరక్షణ కోసం మట్టి సేకరణ పై శిక్షణ కార్యక్రమం

కూసుమంచి వాస్తవ తెలంగాణ : రైతులు మరియు డేటా ఆఫీసర్లకు భూసార పరీక్ష కొరకు మట్టిని సేకరించడం పై శిక్షణ : ఈ రోజు సాగు బాగు ప్రాజెక్ట్ లో భాగంగా కుసుమంచి రైతు వేదికలో కూస-ుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ చంద్ర రైతులకి మరియు సాగు బాగు ప్రాజెక్ట్ లో ఉన్న డేటా ఆఫీసర్లకి భూసార పరీక్ష కొరకుమట్టి నమూనా సేకరణ అనే అంశంపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణలో భాగంగా ఏడిఏ విజయ్ చంద్ర వివరంగా మట్టిని ఎప్పుడు సేకరించాలి ,ఎక్కడ సేకరించాలి ,ఎక్కడ సేకరించకూడదు అనే విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో



ఏవో వాణి ఏఈవోలు ప్రియాంక ,నిఖిల మరియు డిజిటల్ గ్రీన్ ప్రతినిధి యశోద పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపించేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి : బోయినపల్లి లోని క్యాంపు కార్యాలయంలో మౌలాలి డివిజన్ సాయి నాథ్ పురం కి చెందిన నవీన్ కుమార్ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ కి దరఖాస్తు చేసుకోగా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ రూ 60,000/- , విలువగల చెక్కు ను లబ్ధిదారుడు నవీన్ కుమార్ సభ్యులకు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు

# సమరస్యంగా బక్రీద్ పండుగ
## జరుపుకోవాలని : డి.ఎస్.పి వెంకట్ రెడ్డి





తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : సముస్లింలు పవిత్రంగా జరుపుకునే బక్రీద్ పండుగ సందర్భంగా ఆవులను తరలించడం కానీ వధించడం నేరమని తరలిస్తున్నట్లు ఎలాంటి సమాచారం ఉన్న తమకు వెంటనే ఫోన్ చేయాలని తూప్రాన్ డిఎస్పి వెంకటరెడ్డి తెలిపారు తూప్రాన్, మనోహరాబాద్ మండలాలకు చెందిన వివిధ పార్టీల మత పెద్దల తో పీస్ కమిటీ సమావేశం నిర్వహించిన సందర్భంగా తూప్రాన్ డి.ఎస్.పి మాట్లాడుతూ త్యాగానికి ప్రతిరూపం బక్రీదు పండుగ అని కులమాతాలకు తావు లేకుండా ముస్లింలు పవిత్రంగా పండుగ చేసుకోవాలని కోరారు మతసామరస్యానికి ప్రేమ భవానికి సంతోషంగా జరుపుకునే పండుగ అని అన్నారు ఒకరి పండుగ సాంప్రదాయాలను మరొకరు గౌరవించడం మన సాంప్రదాయమని అన్నారు, ముస్లిమ్ లకు ముందుగా బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తూప్రాన్ సీఐ కృష్ణ ,తూప్రాన్ ఎస్సై శివానందం , మనోహరాబాద్ ఎస్సై కరుణాకర్ రెడ్డి , ముస్లిం మత పెద్దలు రబ్బాని, బబ్లు , పలు సంఘాల కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## మరణించిన ఏఆర్ఎస్ఐ కుటుంబానికి భద్రత చెక్కును అందించిన కమిషనర్



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజ్గిరి :రాచకొండ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తూ 2024 జనవరి నెలలో అనారోగ్యంతో మరణించిన ఏఆర్ఎస్ఐ రమేష్ కుటుంబ సభ్యులకు కమిషనర్ శ్రీ తరుణ్ జోషి ఐపీఎస్ ఏడు లక్షల తొంబై ఆరు వేల రూపాయల భద్రత చెక్కును అందించారు. పెన్షన్ మరియు ఇతర ప్రయోజనాలను త్వరగా అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు భద్రా రెడ్డి ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సామాన్యులకు అందుబాటులో ధరణి పోర్టల్

కూసుమంచి వాస్తవ తెలంగాణ: రెవెన్యూ ప్రక్షాళనకు చర్యలు గత ప్రభుత్వం తెచ్చిన ధరణితో లక్షలాది కుటుంబాలు ఛిన్నాభిన్నం %-%రెవెన్యూ మంత్రి పొంగులేటి మంత్రి పొంగులేటితో సమావేశమైన ధరణి కమిటీ సిద్ధమవుతున్న ధరణి నివేదిక గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ వల్ల రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు భూ సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఎన్నో కుటుంబాలు ఛిన్నాభిన్నం అయ్యాయని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత స్వయంగా తాను ఖమ్మం జిల్లాలో క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడు ప్రతి గ్రామంలో రెండు వందల కుటుంబాలకు పైగా భూ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ సమస్యల నుంచి ఉపశ-మనం కలిగించడానికి ధరణి పోర్టల్ ను పునర్ వ్యవస్థీకరించి భూ సంబంధిత వ్యవహారాలను అందుకు సంబంధించిన చట్టాలలో మా-ర్పులు తేవాల్సిన అవసరం ఏర్పడిందని ఈ దిశగా ఇప్పటికే అవ-సరమైన చర్యలు చేపట్టామని వెల్లడించారు. శుక్రవారం నాడు డా.బీ.ఆర్.అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి శ్రీనివాస్ రెడ్డి గారు ధరణి కమిటీ సభ్యులు ఎం. కోదండ రెడ్డి, ఎం.సునిల్ కుమార్, మధుసూదన్ లతో సమావేశమయ్యారు. ఈ సంధర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ. గత ప్రభుత్వం ఎంతో హడావిడిగా ఎలాంటి అధ్యయనం చేయకుండా తీసుకువచ్చిన ధరణి పోర్టల్ కారణంగా ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని, ఈ సమస్యలను పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెవెన్యూ వ్యవస్థ (ధరణి) ప్రక్షాళన చేసేందుకు సత్వర చర్యలు తీసుకుంటున్నామని, ధరణి పోర్టల్ అమలు కారణంగా వచ్చిన సమస్యలను అధ్యయనం చేయడానికి అయిదుగురు సభ్యులతో



కమిటీని ఏర్పాటు చేశామని, ఈ కమిటీ చేసిన సిఫారసులపై ఈరోజు జరిగిన సమావేశంలో సుధీర్ఘంగా చర్చించామని, ఈ కమిటీ తుది నివేదిక ప్రభుత్వానికి సమర్పించేకంటే ముందు అన్నీ జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. ఈ కమిటీ రాష్ట్రంలో భూ సంబంధిత నిపుణులు, అధికారులతో చర్చించడంతో పాటు 18 రాష్ట్రాలలోని %=శీ=% యాక్ట్ ను క్షుణ్ణంగా పరిశీలించింది. భూమి వివాదాల పరిష్కారం కోసం రెవెన్యూ ట్రిబ్యునల్ లను ఏర్పాటు చేయాలని, భూమికి సంబంధించిన ముఖ్యమైన చట్టాలను కలిపి ఒకే చట్టంగా రూపొందించాలని కమిటీ సూచించిందని మంత్రిగారు వెల్లడించారు. లోపభూయిష్టమైన 2020 %=శీ=% చట్టాన్ని తద్వారా రూపొందించిన ధరణి పోర్టల్ ను బలోపేతం చేయడంతో పాటు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా అందరికీ సులువుగా అర్థమయ్యే రీతిలో ధరణి పోర్టల్ లో మార్పులు-చేర్పులు చేపట్టబోతున్నామని మంత్రిగారు వెల్లడించారు. గత ప్రభుత్వం పార్ట్-బి లో ఉంచిన భూ సమస్యలను పరిష్కరించడానికి ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, ఈ సమస్యల పరిష్కారానికి మరింత వేగంగా చర్యలు చేపట్టాలని సూచించారు.

## ఎరువులు, విత్తన దుకాణాలు పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల

కూసుమంచి వాస్తవ తెలంగాణ:ఈరోజు కూసుమంచి మండలంలోని కూసుమంచి మరియు నాయకన్ గూడెం గ్రామాలలోని ఎరువుల మరియు విత్తన దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి విజయ నిర్మల గారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి డీలరు పిఓవైస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువుల అమ్మకాలను చేయాలని, లైసెన్సు,స్టాక్ బోర్డు, మరియు ధరల పట్టికను తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు. స్టాక్ బోర్డును రైతులుకి అర్థమయ్యేలా తెలుగులో ప్రదర్శించాలని సూచించారు. అదేవిధంగా ప్రతిరోజు విత్తన అమ్మకాలను రైతు వారీగా రిజిస్టర్ లో పొందుపరచాలని సూచించారు. ఏ డీలర్ అయినా ఎమ్మార్పీ కంటే అధిక ధరకు విక్రయిస్తే వారిపై సంబంధిత చట్టాల ప్రకారం తీవ్రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విత్తన డీలర్లు అందరూ ఇన్వాయిస్, సోర్స్ సర్టిఫికేట్, ఫామ్ సి మరియు జీవోటీ టెస్ట్ రిపోర్ట్ లను తప్పనిసరిగా పొందుపరచాలని సూచించారు. డీలర్లు అందరూ విత్తన చట్టం, ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్, ఇన్సెక్టిసైడ్స్ ఆక్ట్ మొదలైన వాటికి లోబడి వ్యాపారం చేయాలని ఎవరైనా నియమాలను అతిక్రమించినట్లయితే వారిపై చట్ట ప్రకారం చర్యలు



తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయచంద్ర మరియు మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి పాల్గొన్నారు.

## పుస్తకాలు పంపించేసిన కార్పొరేటర్ రాజ్యలక్ష్మి



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజ్గిరి :కొత్త విద్యా సంవత్సరం పునఃప్రారంభం సందర్భంగా వినాయక్ నగర్ డివిషన్లోని ఈరోజు ఎంపీపీ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు నూతన పుస్తకాలు అందించిన స్థానిక కార్పొరేటర్ శ్రీమతి రాజ్యలక్ష్మి ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శిల్ప , డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, జిల్ల అధికార ప్రతినిధి నవీన్ , సాయి సురేష్, శ్రీకాంత్, గోపాల్, నరేందర్, సూరి పాల్గొన్నారు.

# మహాత్మా బసవేశ్వర్ జయంతి మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 13 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్ గురువారం హైదరాబాద్ లోని జరిగిన అఖిల భారత మహిళా మండలి ఆధ్వర్యంలో శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున ఫంక్షన్ హాల్ హైదర్ గూడా లో శ్రీ అది జగద్గురు పంచాచర్య యుగమహోత్సవం, మహాత్మా బసవేశ్వర్ జయంతి మహోత్సవం ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాశీ జగద్గురు, కేదారనాథ్ జగద్గురు, ఉజ్జయిని జగద్గురు, శ్రీశైలం జగద్గురు, బిచ్కుంద అప్ప గార్ల ఆధ్వర్యంలో లో నూతన గా జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ ఎన్నికైన నందున వారిని మహిళా సమాఖ్య మండలి

# ఎంవిఐ వివేకానంద రెడ్డి ఆధ్వర్యంలో ఆర్మూర్, మామిడిపల్లి చౌరస్తాలలో వాహనాల తనిఖీలు



ఆర్మూర్ జూన్ 13 (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :ఆర్మూర్ మున్సిపల్ పరిధి మామిడిపల్లి చౌరస్తాలో కంబైన్డ్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ఎం వి ఐ వివేకానంద్ రెడ్డి వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పట్టుబడ్డ మైనర్లకు జరిమానాలు విధించారు. ఎం వి ఐ వివేకానంద రెడ్డి మాట్లాడుతూ. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్, మైనర్ లకు వాహనాలు ఇవ్వకూడదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అతివేగంగా వాహనాలను నడపడం చిన్నపిల్లలకు వెహికల్స్ ఇవ్వడం తల్లిదండ్రుల పైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలపడం జరిగింది

# కూరగాయల ధరలకు రెక్కలు.. మళ్లీ మోత మోగుతున్న టమాటా, ఉల్లి ధరలు..!

హైదరాబాద్ : కూరగాయల ధరలకు రెక్కలు వచ్చాయి. అరకొర సంపాదనతో బతుకు బండి లాగుతున్న సామాన్యులు కూరగాయలు కొనలేని పరిస్థితి ఏర్పడింది. హైదరాబాద్ నగరంలో టమాటా, ఉల్లి ధరలు మళ్లీ ఆకాశాన్నంటాయి. వంటకు ప్రధానమైన టమాటా, ఉల్లి ధరలు పెరగడంతో.. గృహిణులు ఆందోళనకు గురవుతున్నారు. గత నాలుగైదు రోజుల నుంచి ఉల్లి ధరలు భారీగా పెరిగాయి. టమాటా ఉన్నట్టుండి నిన్నటి నుంచి భారీ ధర పలుకుతోంది.నాణ్యమైన మొదటి రకం టమాటా కిలో రూ. 80 నుంచి రూ. 90 పలుకుతోంది. సెకండ్ క్వాలిటీ టమాటా కిలో ధర రూ. 60 నుంచి 70 ఉంది. ఇక హోల్ సేల్ మార్కెట్లలో రూ. 120కి మూడు కిలోల టమామా విక్రయిస్తున్నారు. ఇక కేజీ ఉల్లిపాయ ధర రూ. 50పైనే పలుకుతోంది. కొన్ని ప్రాంతాల్లో రూ. 60కి విక్రయిస్తున్నారు. టమాటా, ఉల్లిపాయ ధరలు పెరగడంతో



సామాన్యులు కూరగాయలు కొనాలంటేనే భయపడిపోతున్నారు.

# 40 శాతం ప్రజలు మనవైపే.. ప్రలోభాలకు లొంగొద్దు.. కేసులు పెట్టినా భయపడొద్దు: జగన్ కీలక వ్యాఖ్యలు



శాసనసభలో నోరు కట్టడి చేసే అవకాశం ఉంది%ా% శాసనమండలిలోనైనా గట్టిగా ప్రభావం చూపాలని వైసీపీ ఎమ్మెల్సీలకు ఆపార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ఎ-ోహన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.. ఎలాంటి ప్రలోభాలకు లొంగొద్దని.. కేసులు పెట్టినా భయపడొద్దు.. అంటూ సూచించారు. గురువారం వైఎస్ జగన్ వైసీపీ ఎమ్మెల్సీలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీలు ఎలాంటి ప్రలోభాలకు లొంగొద్దని.. కేసులు పెట్టినా భయపడొద్దు.. అంటూ ఎమ్మెల్సీలకు సూచించారు. 40 శాతం ప్రజలు మనవైపే ఉన్నారంటూ గుర్తుచేశారు. మనం చేసిన మంచి పనులు ప్రజలకు గుర్తున్నాయి.. ఎన్నికల ఫలితాలు శకుని పాచికల మాదిరి ఉన్నాయంటూ వివరించారు. ఈవీఎంలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలని జగన్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో బీజేపీ, టీడీపీ, జనసేన హనీమూన్ నడుస్తోందని.. వారికి మరికొంత సమయం ఇచ్చి..తర్వాత పోరాడుదాం.. అంటూ ఎమ్మెల్సీలకు వివరించారు. అసెంబ్లీలో తమ నోరును కట్టడి చేసే అవకాశం ఉందని.. మండలిలో గట్టిగా పోరాడుదాం అంటూ జగన్ సూచించారు.ఇటీవల జరిగిన జనరల్ ఎలక్షన్‌లో ఘోర ఓటమిపాలైన వైసీపీకి, శాసనమండలిలో మాత్రం 39 మంది ఎమ్మెల్సీల బలం ఉంది. త్వరలో అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీలతో జగన్ సమావేశమై పలు అంశాలపై చర్చించారు. శాసనమండలిలో అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు.ప్రధానంగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతోపాటు ఇతర కీలక బిల్లులను త్వరలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన మరికొన్ని బిల్లులను కూడా ఉపసంహరించే ఛాన్స్ ఉంది. ఈ క్రమంలో శాసనసభలో బలం లేకపోయినా.. మండలిలో ఉన్న బలంతో ఆయా బిల్లుల విషయంలో ప్రభుత్వ నిర్ణయాల్ని ప్రశ్నిస్తూ ప్రతిఘటనకు అవకాశం ఉంటుంది. అలాగే అధికార పార్టీ ప్రవేశపెట్టిన బిల్లులు ఆమోదం పొందాలంటే మండలిలో తగినంత బలం ఉండాలి. ఈ క్రమంలో ప్రలోభాలకు లోనుకాకుండా ప్రజా సమస్యలపై పోరాడాలని ఎమ్మెల్సీలకు వైఎస్ జగన్ సూచించినట్లు తెలుస్తోంది.

# కేంద్ర మంత్రులను కలిసిన బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు పెద్దోళ్ల గంగారెడ్డి





ఆర్మూర్ జూన్ 13 (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :భారతీయ జనతా పార్టీ కేంద్రంలో మూడోసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన సందర్భంలో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు పెద్దోళ్ల గంగారెడ్డి తెలంగాణ రాష్ట్రం నుండి కేంద్ర మంత్రులుగా నియమితులైన సికింద్రాబాద్ ఎంపీ గంగాపురం కిషన్ రెడ్డి కేంద్ర బొగ్గు గనుల శాఖ మరియు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రులను కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి శాలువతో ఘనంగా సత్కరించడం జరిగింది.

# భక్తి శ్రద్ధలతో గంధమహోత్సవం



గూడూరు, వాస్తవ తెలంగాణ :గూడూరు: పట్టణంలోని దర్గా వీధి నందు వెలసి ఉన్న హజరత్ సయ్యద్ హోషిం హుసైని జాఫర్ మస్తాన్ ఔలియా వారి దర్గా నందు బుధవారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో భక్తుల మధ్య గంధమహోత్సవం అత్యంత ఘనంగా జరిగింది ముందుగా గంధాన్ని దర్గా కమిటీ అధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్ ఇంటి నుండి వారి కుమారుడు రమీజ్ ఊరేగింపుగా దర్గా వద్దకు తీసుకువచ్చి మత గురువులు మగ్దూమ్ అలీ షా చిష్టి వుల్ ఖాదర్,ఖమర్ అలీ షా ఛిష్టి, ఖాజా పీర్ దర్గా పీఠాధిపతి హుసైని సాహెబ్ చిష్టి, సయ్యద్ ఆరిఫ్ ఖాదరి మదారి, దిల్ దార్ అలీ షా బాసిత్,ఖాదర్ హుసేన్ ఖాదరి, గౌసే మస్తాన్ ఖాదరి,కరిముల్ల షా చిష్టి,అహ్మదుల్లా హుసేని ఖాదరి, అన్సర్ ఖాదరి లు ప్రత్యేక ప్రార్థనలు చేసి గంధాన్ని హజరత్ వారి సమాధికి లేపనం చేసినారు అనంతరం పూల వ్యాపారి రియాజ్ ఆధ్వర్యంలో దర్గా ఆవరణంలో భారీ అన్నదానం నిర్వహించారు తమిళనాడు ఫకీర్ల జరబు విన్యాసాలతో విద్యుత్ దీప పూల అలంకరణలతో భక్తుల కు సంతోషాన్ని కలిగించే విధంగా దర్గా వెల్ఫేర్ కమిటీ వారు శ్రద్ధ వహించి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా దర్గా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ గూడూరు పట్టణంలో వున్న హోషిమ్ బాబా దర్గా అత్యంత విశిష్టత కలిగినటువంటిదని భక్తులు కోరిన కోర్కెలు వెంటనే నెరవేరుతాయని భక్తుల నమ్మకం అని గంధమహోత్సవం రోజున గూడూరు నెల్లూరు పరిసర ప్రాంతాల నుండే కాకుండా ప్రక్క రాష్ట్రాలు తెలంగాణ తమిళనాడు నుండి కూడా భక్తులు వస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో దర్గా ప్రధాన ముజావర్ మరియు కమిటీ సభ్యుడు మగ్దూమ్,దర్గా కమిటీ ప్రతినిధులు సభ్యులు షేక్ షానవాజ్, సందాని భాషా, గోల్డెన్ గౌస్, షబ్బీర్, యస్దాని, సయ్యద్ బాషా, నయీమ్, కరిముల్లా, అబ్దుల్లా మరియు భక్తులు పాల్గొన్నారు.

# పవన్, చిరులతో మోదీ మాట్లాడింది ఇదే..



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. ఆయనతోపాటు జనసేన అధినేత పవన్ కళ్యాణ్, మరికొందరు మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. జూన్ 12న జరిగిన ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి దేశ ప్రధాని మోదీతోపాటు, అమిత్ షా, పలువురు రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. అలాగే సినీ రంగం నుంచి మెగాస్టార్ చిరంజీవి స్టేట్ గెస్ట్గా.. సూపర్ స్టార్ రజినీకాంత్, మెగా పవర్ రామ్ చరణ్, మెగా ఫ్యామిలీ మొత్తం పాల్గొన్నారు. పవన్ ప్రమాణ స్వీకారం అనంతరం స్టేజ్ పై ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. ప్రధాని మోదీని స్వయంగా అన్నయ్యకు పరిచయం చేశారు పవర్ స్టార్. అనంతరం చిరు, పవన్తో మాట్లాడిన మోదీ.. మెగా బ్రదర్స్ చేతులు పట్టుకొని అభివాదం చేశారు. ఆ సమయంలో చిరు తమ్ముడిని చూస్తూ ఉప్పొంగిపోయారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కాగా.. మోదీతో మెగా బ్రదర్స్ అనుబంధం చూసి మెగా ఫ్యాన్స్ సంతోషం అంబరాన్నంటింది. అన్నదమ్ముల బంధం ఇదే అంటూ నెట్టింట కామెంట్స్ చేస్తున్నారు.ఇదిలా ఉంటే.. ప్రమాణ స్వీకారం అనంతరం తమతో మోదీ ఏం మాట్లాడారో చెబుతూ ఎమోషనల్ ట్వీట్ చేశారు మెగాస్టార్ చిరంజీవి. "ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు,తమ్ముడు పవన్ కళ్యాణ్ తోనూ,నాతోనూ ఈ రోజు వేదిక పైన ప్రత్యేకంగా కలిసి మాట్లాడినప్పుడు, 'ఎలక్షన్ ఫలితాల తరువాత అద్భుత విజయం సాధించి మొట్టమొదటి సారి పవన్ కళ్యాణ్ ఇంటికొచ్చినప్పటి వీడియోను ఆయన చూసారనీ, అది తనని భావోద్వేగానికి గురిచేసిందని చెప్పారు. కుటుంబ సభ్యులు, ప్రత్యేకించి మా అన్నదమ్ముల మధ్య వున్న ప్రేమానుబంధాలని పంచుకున్న ఆ దృశ్యాలు, మన సంస్కృతీ సంప్రదాయాల్ని, కుటుంబ విలువల్ని ప్రతిబింబించాయని, ఆ క్షణాలు ప్రతి ఒక్క అన్నదమ్ములకి ఆదర్శంగా నిలుస్తాయి' అనటం నన్ను ఎంతగానో ఆనందపరిచింది.వారి సునిశిత దృష్టికి, నా కృతజ్ఞతలు. తమ్ముడి స్వాగతోత్సవంలాగే ఆయనతో..ఈనాటి మా సంభాషణ కూడా కలకాలం గుర్తు ఉండిపోయే ఓ అపురూప జ్ఞాపకం " అంటూ మోదీతో మాట్లాడిన వీడియో షేర్ చేశారు. ఇక చిరు షేర్ చేసిన ట్వీట్ ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారగా.. మెగా ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# అఫీషియల్ : దసరా రేసు నుంచి తప్పుకున్న 'ఓజీ'.. 'దేవర' కొత్త రిలీజ్ డేట్ ఇదే.!




యంగ్ టైగర్ ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'దేవర' జనతా గ్యారేజ్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా రానుండటంతో భారీ అంచనాలు ఉన్నాయి. ఇక రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తుండగా, సైఫ్అలీఖాన్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. విస్మరణకు గురైన ఓ తీర ప్రాంతం నేపథ్యంలో హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.అయితే ఈ సినిమాను దసరా కానుకగా అక్టోబర్ 10న విడుదల చేయనున్నట్లు మేకర్స్ మొదట ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే అదేరోజు తమిళం నుంచి రజనీ కాంత్ వేటగాడు వస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. దీంతో ఈ సినిమాను రెండు వారాలు ముందుగానే తీసుకోస్తున్నట్లు వార్తలు వైరల్ అయ్యాయి. అయితే ఈ వార్తలను నిజం చేస్తూ.. దేవర టీం కొత్త విడుదల తేదీని ప్రకటించింది. ఈ సినిమాను సెప్టెంబర్ 27న విడుదల చేయనున్నట్లు కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై సుధాకర్, హరికృష్ణ కె ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ స్వరకర్త. మరోవైపు అదేరోజున పవన్ కళ్యాణ్ ఓజీ విడుదల అవుతున్నట్లు మేకర్స్ ప్రకటించగా తాజాగా ఈ చిత్రం వాయిదా పడినట్లు తెలుస్తుంది.

# ఆంధ్ర రాష్ట్రఅభివృద్ధి సంక్షేమమే టిడిపి ధ్యేయం.

# ఆలూరు ఇంచార్జ్ వీరభద్ర గౌడ్.

కర్నూలు జిల్లాఆలూరు జూన్ 14 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆలూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలు అభిమానులతో ఆలూరు నియోజకవర్గం టిడిపిఇంచార్జ్ వీరభద్ర గౌడ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం, నిరుద్యోగ నిర్మూలన ధ్యేయంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 5 జీవోలపై గురువారం సాయంత్రం పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే తాను వాగ్దానం చేసిన ప్రకారం సంతకాలు చేశారు. నిరుద్యోగ నిర్మూలన కొరకు మెగా డీఎస్సీ, రైతులను ఆదుకోవడం కోసం ల్యాండ్ టైటిలింగ్ రికార్డు రద్దు, అవ్వ తాతలకు అక్కాచెల్లెమ్మలకు 4 వేలు మరియు వికలాంగులకు 6 వేల రూపాయలుగా పెన్షన్లు పెంపు చేస్తూ సంతకం చేశారు. మరి ముఖ్యంగా పేద బడుగు బలహీన వర్గాల వారు కార్మికులు రెక్కల కష్టం చేసి జీవించే వారి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్లను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పులను మేము చేయము ఇది ప్రజా ప్రభుత్వం ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలు కూల మత భేదాలు గానీ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తానని ఆయన అన్నారు. అదేవిధంగా అని మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకపోవడం బాధాకరమన్నారు. ఆలూరులో కచ్చితంగా తెలుగుదేశం జెండా ఎగరవేస్తాం అనే ధీమాతో వేదవతి ప్రాజెక్టు నిర్మాణం, నగరలోన రిజర్వాయర్ నిర్మాణం వంటి పనులు కచ్చితంగా చేస్తానని మాట ఇచ్చాను, అయితే ఆలూరు లో తెలుగుదేశం పార్టీ ఓటమి చెందడంతో ఆ ప్రాజెక్టు నిర్మాణం కొరకు పెద్ద ఎత్తున నిధులు అవసరం అవుతున్నందున ఆ నిధులు అడిగే అర్హత నేను కోల్పోయాను కావున పెద్దలతో మాట్లాడి నా చేతనైన కాడికి నా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అధైర్య పడవద్దు నేను ఎల్లప్పుడూ నా పార్టీ వారికి అండగా ఉంటాను వారి కష్టాలే నా కష్టాలుగా భావించి ప్రతినిత్యం పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు అందుబాటులో ఉంటూ మీ సేవ చేసుకుంటానని ఆయన అన్నారు. అదేవిధంగా మెగా డీఎస్సీ గురించి నిరుద్యోగ స్తురాలు మాట్లాడారు. గత ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి నిరుద్యోగులను నిరుత్సాహపరిచిందే కానీ ఎక్కడవారిని ఆదుకోలేదని చెప్పి ఆమె అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తాను అధికారంలోకి రాగానే నిరుద్యోగ సమస్యలపై నిఘా ఉంచి వారి సమస్యలను పరిష్కరిస్తానని చెప్పి ఆయన అన్నారని ఆమె ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మూడువేల రూ-పాయలు పెన్షన్ 4 వేలు కు పెంచుతూ జీవో జారీ చేసినందుకు వృద్ధులు వికలాంగులు వితంతువులు హర్షం వ్యక్తం చేశారు.

అదేవిధంగా రైతులు మాట్లాడుతూ మా పట్టా పాస్ పుస్తకాలపై గత ముఖ్యమంత్రి బొమ్మ వేసుకొని మా భూములను తాకట్టు పెట్టే విధంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను తెచ్చి మమ్ములను నట్టేట ముంచాలనే ఆలోచన ఆయన చేశారు రైతులది గమనించి ఆయనకు







ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా తగిన గుణపాఠం చెప్పారని రైతులు అన్నారు. నైపుణ్య అభివృద్ధి గురించి తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సురేంద్ర నాయుడు మాట్లాడుతూ ఎంత పెద్ద చదువులు చదివినా నైపుణ్యం అనేది లేనిదే ఏ ఉద్యోగంలోనా స్థిరపడలేరని అన్నారు, కావున ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చదువుకున్న ప్రతి విద్యార్థికి నైపుణ్యం లో శిక్షణ ఇచ్చి వారి స్వతహాగా జీవించే విధంగా మరియు పరిశ్రమలలో ఉద్యోగాలు చేసే విధంగా వారిని తీర్చిదిద్దడానికి నైపుణ్యాభివృద్ధి చట్టంపై సంతకం చేశారని ఆయన అన్నారు. అన్నా క్యాంటీన్లను గురించి టిడిపి యూత్ నాయకుడు ఉగాది రాము మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు పేద బడుగు బలహీన వర్గాల వారి ఆకలి తీర్చడానికి అన్న క్యాంటీన్ పెట్టి ఆదుకున్న ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మంత్రి సత్యకుమార్ ను కలిసిన కనుమూరు

సత్యకుమార్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలుపుతున్న కనుమూరు.



గూడూరు(వాస్తవ తెలంగాణ ): గూడూరు పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త, పట్టణాభివృద్ధి ప్రదాత, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనుమూరు హరిచంద్రారెడ్డి శుక్రవారం ఉదయం విజయవాడలో బీజేపీ ఎమ్మెల్యే, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ను కలిశారు. పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మిత్రుడు సత్యకుమార్ ఎమ్మెల్యేగా గెలవడమే కాకుండా మంత్రిగా బాధ్యతలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని

# నివాళులర్పించిన గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



కూసుమంచి వాస్తవ తెలంగాణ: కోత్తా జనార్ధన్ గారికి నివాళులు అర్పించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ది.14.06.2024 నేలకొండపల్లి పట్టణంలో ఆనారోగ్యంతో మ-రణించిన స్వాతంత్ర్య సమరయోధులు, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కోత్తా జనార్ధన్ గారి భౌతిక దేహానికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు పూల మాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..

# పిడుగు పడింది “గూడు చెదిరింది

వాస్తవ తెలంగాణ, కొల్చారం వానాకాలం వచ్చిందంటే ప్రకృతి బీభత్సం ,ఉరుములు మెరుపులు పిడుగులు ఆందోళకరమైన వాతావరణం నెలకొంటుంది. ఈ బీభత్సంలో చెట్లు ,ఇండ్లు పిడుగుపాటుకు మనుష్యులు కూడ బలైపోతున్నారు ప్రకృతికి అడ్డు ఎవరు ..? కొల్చారం మండల పరిధిలోని పైతర గ్రామ శివారులో దాసరి దుర్గయ్య కౌల్ కి మూడు ఎకరాల మామిడి తోట గత 9 సంవత్సరాల నుండి మామిడీ తోట కు కౌల్ దారుగా నడిపిస్తున్నాడు. మొన్న గాలి బీభత్సంలో ఆయన తోటలో పిడుగు పడి తోటలోని చెట్లు రేకుల ఇళ్లు పడిపోయింది, ఈ పిడుగుపాటుకు దుర్గయ్య గుడిసె పడిపొయింది, దూదేకుల ఖాజామియా చెట్లు కుడా పడిపోయినయ్ ఆ ఇద్దరి రైతులకు ఉద్యానవన శాఖ సహకారం అందిస్తారని “వాస్తవ తెలంగాణ” పత్రికతో అధికారులకు తెలియజేశారు



# సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించిన పిల్లల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు



కూసుమంచి వాస్తవ తెలంగాణ: ఈరోజు యుపిఎస్ జుజుల్రావుపేట పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం హట్టాసంగా నిర్వహించారు. ఈ సంవత్సరం పాఠశాలలో చేరిన ఒకటో తరగతి విద్యార్థులకు గ్రామ పెద్దలు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మధ్య అక్షరాభ్యాసాన్ని నిర్వహించారు పాఠశాల తరఫున పలకలు బలపాలను పిల్లలకి ఇచ్చి వారి చేత అక్షరాలను దిద్దించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య గ్రామ సమైక్య అధ్యక్షురాలు సుభద్ర అంగన్వాడి టీచర్స్ గ్రామ సెక్రెటరీ రవిశంకర్ పిల్లల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు నరసింహారావు పద్మ నాగశిరోమణి పాల్గొనడం జరిగింది

# అధునాతన సాంకేతిక పరిజ్ఞానం కొరకు మత్స్యకారులకు శిక్షణ తరగతులు



కూసుమంచి వాస్తవ తెలంగాణ: 2వ రోజు (14-06-2024) మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, భారతీయ వ్యవసాయ మరియు పరిశోధన మండలి షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక, వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వము న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, తెలంగాణ మత్స్య కారులకు జరుగుతున్న “రీ సర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టమ్స్- అధునాతన సాంకేతిక పరిజ్ఞానం “ అను అంశంపై 3 రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం 2వరోజు విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం మరియు సూర్యాపేట జిల్లాల నుంచి 25 మంది మత్స్య కారులు హాజరైనారు. డాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ గారు మాట్లాడుతూ రీసెర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టమ్స్ లలో చేపలకు వ్యాధులు రాకుండా రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి మత్స్యకారులకు క్లుప్తంగా వివరించారు. జి. శ్రీనివాసరావు గారు బ్లాక్ టెక్నాలజీ మే-నేజర్, ఆత్మ, అశ్వరావుపేట డివిజన్, భద్రాద్రి కొత్తగూడెం డిస్ట్రిక్ట్ గారు “సీడ్ ప్యాకింగ్ మరియు చేప పిల్లల రవాణాలో తీసుకోవలసిన మెలకువలను గురించి మరియు రీసర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టమ్స్ లలో చేప పిల్లలను స్టాకింగ్ చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి మాట్లాడుతూ తెలంగాణ షెడ్యూల్డ్ కులాల మత్స్య రైతులకు సంక్షిప్తంగా వివరించారు. ఈరోజు కార్యక్రమంలో మత్స్యకారులు క్షేత్రస్థాయిలో “రీ సర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టమ్” మంగళ గూడెం గ్రామం, ఖమ్మం రూరల్ మండలం, ఖమ్మం జిల్లాను సందర్శించి ఆర్.ఏ.ఎస్ సాంకేతికతలో అవలంబిస్తున్న వివిధ రకాలైన నూతన యాజమాన్య పద్ధతుల గురించి క్లుప్తంగా నేర్చుకున్నారు. అదేవిధంగా మత్స్య పరిశోధన స్థానం పాలేరు, మత్స్య శాస్త్రవేత్త అయినటువంటి శ్రీ బి. రవీందర్ గారు రీసర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టమ్ లలో మేత యాజమాన్యం గురించి మరియు సీడ్ స్టాకింగ్ గురించి మత్స్యకారులకు వివరిస్తూ వారి చేతుల మీదుగా క్షేత్రస్థాయిలో ఫీడింగ్ మరియు చేప పిల్లల స్టాకింగ్ చేయించారు.

# ముక్తి ఇంట వలి మాకు అస్లైన ఎంపీ రఘురాం రెడ్డి



కూసుమంచి వాస్తవ తెలంగాణ: ముఫ్తీ ఇంట వలీమాకు హాజరైన ఎంపీ రఘురాం రెడ్డి ముస్లిం మత పెద్ద ముఫ్తీ మహమ్మద్ జలాలుద్దీన్ ఖాస్మీ కుమారుడి వివాహం సందర్భంగా నగరంలోని ఈఆర్ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన వలీమా వేడుకకు ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని వరుడు మహమ్మద్ జమాలుద్దీన్ ఉసామాను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూకల నరేష్ రెడ్డి, నాయకులు కొప్పుల చంద్రశేఖర్ రావు, షేక్ మియా భాయ్, జహీర్ అలీ, ఇలియాజ్, నజీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ రఘురాంరెడ్డి నిఘజినం వరంగల్ మాజీ మేయర్

ఖమ్మం వాస్తవ తెలంగాణ: ఎంపీ రఘురాం రెడ్డి ని కలిసిన వరంగల్ మాజీ మేయర్ కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, వరంగల్ మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డిని శుక్రవారం వరంగల్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. తన భర్త ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు తో కలిసి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేశారు. భారీ మెజారిటీతో ఎంపీగా గెలుపొందిన సందర్భాన్ని పు-రస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరం ప్రజల బాగు కోరే వ్యక్తిగా.. అత్యున్నత చట్టసభలో గళం వినిపిస్తారని ఆకాంక్షిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. వేం పురుషోత్తం రెడ్డికి ఎంపీ నివాళి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి సోదరుడు వేం పు-రుషోత్తం రెడ్డి ప్రథమ వర్ధంతిని వరంగల్ లో నిర్వహించగా ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి హాజరయ్యారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎంపీ వెంట రాష్ట్ర విద్యా, మౌలిక వసతుల సంస్థ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ నాయకులు



కొప్పుల చంద్రశేఖర రావు తదితరులు ఉన్నారు.

# డిల్లీకి రాజు అయిన తల్లికి కొడుకు అనేది ఏంత నిజం





## వెస్టీజ్ మార్కెటింగ్ బిజినెస్ లో ధనవంతుడు కావడం అనేది అంతే నిజం డాక్టర్ ఆకాశ్ త్యాగి%ఢ% పునం త్యాగి

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 14 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి పట్టణం పరిధిలో గోకుల్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం విన్నింగ్ టీం అధ్వర్యంలో వెస్టీజ్ మార్కెటింగ్ బిజినెస్ డైరెక్టర్ సెల్లింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఆకాశ్ త్యాగి%ఢ% పునం త్యాగి పాల్గొనడం జరిగింది.అనంతరం డాక్టర్ ఆకాశ్ త్యాగి%ఢ% పునం త్యాగి వారికి సంగారెడ్డి జిల్లా తో పాటు ఉమ్మడి జిల్లాల నుండి వచ్చిన డి.యు.సి.డి డైరెక్టర్లు, యుసిడి, గ్రౌండ్ డైరెక్టర్ లు, డైమండ్ డైరెక్టర్ లు,వెస్టీజ్ మార్కెటింగ్ మెంబర్ బృందం వారికి పుష్పగుచ్ఛం అందజేస్తు ఘనం స్వాగతం సుస్వాగతం వలికారు. అనంతరం డాక్టర్ ఆకాశ్ త్యాగి%ఢ% పునం త్యాగి మాట్లాడుతూ. ఒక నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి ధనవంతుడు కావడం దేశంలో ఒకేఒక బిజినెస్ వెస్టీజ్ మార్కెటింగ్ బిజినెస్ అని పేర్కొన్నారు.తదుపరి ఆయన మాట్లాడుతూ అతని జీవితం చారిత్ర గురించి తెలుపుతూ కోన్ని ఉదాహరణ ఇవ్వడం జరిగింది అందులో ఒక వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగం నుండి భూమిపై ప్రైవేటు ఉద్యోగం వరకు నెలకు 30 రోజులు పని చేస్తానే వారికి జీతం ఇవ్వడం జరిగింది ఒకవేళ నేలలో 30 రోజుల్లో 10 పండుగలు ఉన్నాయి కానీ ఎదైనా ట్రిప్ వెళ్లడం గాని అనారోగ్యంతో బాధపడుతున్న వేయకపోతే వారికి వచ్చే జీతం జీరో జీరోవ కానీ భూమిపై ఉన్న లేకపోయినా వచ్చే జీతం ఒకొక్క బిజినెస్ వెస్టీజ్ మార్కెటింగ్ బిజినెస్ అని గౌరవంగా చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా తో పాటు ఉమ్మడి జిల్లాల నుండి వచ్చిన డి.యు.సి.డి డైరెక్టర్లు యుసిడి, గ్రౌండ్ డైరెక్టర్ లు, డైమండ్ డైరెక్టర్ లు,వెస్టీజ్ మార్కెటింగ్ మెంబర్ బృందం విన్నింగ్ టీం సభ్యులు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028